

# పదేళ్లలో లేనిది అభివృద్ధి మేము సాధిస్తాం

- పేద ప్రజలకు సన్నబియ్యం,,,
- మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,,,,
- లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు,,,,
- రాష్ట్రమంతట ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు,,,,
- నవతెలంగాణ నిర్మాణం
- కాంగ్రెస్ పార్టీ కే పథకాలు సాధ్యం



# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 8 ఆగస్టు 2025 పేజీలు : 10

# నియంత పోకడతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం

- లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం
- ప్రాజెక్టుల నిర్మాణంలో హుస్నాబాద్ ప్రాంతంలో వివక్ష
- హుస్నాబాద్ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతర కృషి
- కాలువల నిర్మాణంకు వేగవంతంగా భూ సేకరణ పనులు
- త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం, రైతులకు సాగునీరు అందిస్తాం
- సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య



# మెదక్ మహారైతు ధర్నా సక్సెస్



- గులాబీ శ్రేణుల్లో నూతన జోష్
- ఢిల్లీ బీసీ దీక్షను తలపించిన మెదక్ మహా రైతు ధర్నా
- మహావృక్షంగా మారిన రైతు ధర్నా వేదిక
- ఆశపడితే మోస పోతం గోసపడుతం
- స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు ఎత్తేస్తారు
- రుణమాఫీ చేసింది 21 వేల కోట్లే
- మోడీ ని సీఎం విమర్శిస్తే నోరువిప్పని బీజేపీ ఎంపీలు
- మోడీ రేవంతులు కేసీఆర్ పై ఒంటికాలుతో లేస్తున్నారు
- ఆరువందల రోజులైనా ఆరు గ్యారంటీ లు అమలు చేయలే
- మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి
- కాంగ్రెస్ నాయకుల్లో “నిరాశ” రెళ్ళ పరుగులు
- అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆవేదన
- గౌరవానికి కేరాఫ్ గా అనుకున్న కాంగ్రెస్ నాయకుల మొఖంలో కనపడని ఆనందం
- వేలాదిగా వచ్చిన మోటారు సైకిళ్ళు, ఆటోలు, ట్రాక్టర్ లు, కార్లు, బస్ లు
- వరుణుడు కూడా కరుణించని
- ప్రజా ప్రభుత్వం రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

# టెన్త్ విద్యార్థులకు కేంద్రమంత్రి బండి సంజయ్ తరుపున సైకిళ్ల పంపిణీ

**కోహెడ మండలంలోని 12 జెడ్పీ పాఠశాలలలో 304 మందికి లబ్ధి**

**కోహెడ, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కానుకగా, కేంద్రమంత్రి బండి సంజయ్ ఆదేశాల మేరకు కోహెడ మండలంలోని 12 జెడ్పీ పాఠశాలలలో చదువుతున్న టెన్త్ విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా కోహెడ జెడ్పీ పాఠశాలలో చదివే 61 మంది, గుండారెడ్డిపల్లి జెడ్పి పాఠశాలలో చదివే 15 మంది విద్యార్థులకు ప్రత్యేకంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం కోహెడ ప్రధానోపాధ్యాయులు మహమ్మద్, గుండారెడ్డిపల్లి ప్రధానోపాధ్యాయులు తిరుపతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, స్థానిక బీజేపీ నాయకులతో కలిసి సైకిళ్లను విద్యార్థులకు అందజేశారు."టెన్త్ ఫలితాల్లో మెరుగైన ప్రదర్శన చూపించి, కేంద్రమంత్రి బండి సంజయ్ కి విజయం రూపంలో విద్యార్థులు తిరిగి గిఫ్ట్ ఇవ్వాలి అంటూ ప్రోత్సాహం కలిగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బీజేపీ మండల అధ్యక్షుడు జాలిగం రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఖమ్మం వేంకటేశం, ముంజ సాగర్ గౌడ్, దాసరి వెంకటేష్, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, పిల్లి నర్సయ్య, పొన్నాల శంకర్, బండ జగన్, బొమ్మగాని శివకుమార్, రామంచ రాంచంద్రరెడ్డి,



కొండబత్తిని సతీష్, పెర్యాల సాగర్ రావు, నరాల శ్రీకాంత్, బండ సుమన్, జాలిగం అనిల్, బండారు సాయి, ఇట్టిరెడ్డి అమర్ రెడ్డి, రాగుల మహేష్, బండారు నరేష్, కొండేటి నగేష్, కొనవేని రవి, గూడూరు కుమారస్వామి, కట్టల నరేందర్ రెడ్డి, పాశం సంతోష్ రెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, బుట్టి లింగం, మద్దెల మల్లయ్య, మామిడి అనిల్, నాగెళ్ల రాజిరెడ్డి, సూరు రాజు, ఎర్ర చిన్న, చుక్క ఎల్లేష్, బండ హరీష్, సూరు నాగయ్య, కుంభం వంశీ, దాసరి రాకేష్, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం

## మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ

**కోరుట్ల :** తల్లిపాలు పిల్లలకు దేవుడిచ్చిన వరం లాంటివి అని మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ అన్నారు. గురువారం కోరుట్ల పట్టణంలోని మాదాపూర్ కాలనీ అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా ముందస్తు రాఖీ పౌర్ణమి పండుగ పర్వదిన వేడుకలు నిర్వహించారు. ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ మాట్లాడుతూ తల్లిపాల యొక్క ప్రాముఖ్యత చాటిచెబుతూ తల్లిపాలు ఇవ్వడం వల్ల పిల్లలు చురుగ్గా, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటారని, సమాజంలో ప్రేమానురాగాలతో ఎదుగుతారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు కలిగే లాభాలు, తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల కలిగే నష్టాలు కూడా వివరించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అదనపు ఆహారము ఇవ్వడం వల్ల పిల్లలకు జరిగి లాభాలను మెట్ పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కే. మనమ్మ వివరించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్ వైజర్ అలవాల భారతి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల తల్లికి, బిడ్డకు ఒక బాండింగ్ పెరుగుతుంది అని తెలిపారు. పిల్లలకు ఇమ్యూనిటీ పవర్ ఐక్యూ ఎక్కువగా తల్లిపాల ముందే లభిస్తాయి పుట్టిన వెంటనే ముర్రిపాలు తప్పకుండా ఇవ్వాలని క్లుప్తంగా వివరించారు. ఆరు నెలల నిండిన పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్ అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల గణేశ నవదుర్గ మండలి

## కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**కోరుట్ల :** జిల్లాలోని కోరుట్ల గణేశ నవదుర్గ మండలి ఎన్నికల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి దగ్గుల నర్సయ్య, సహాయ అధికారులు సంకు అశోక్, కటుకం గంగారాం, భోగ రాజగోపాల్ లు తెలిపారు. అధ్యక్షులుగా కటుకం గణేష్, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శిగా వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా మామిడిపల్లి రమేష్, కోశాధికారిగా అడువాల ప్రభాకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులుగా ఎన్నికైన కటుకం గణేష్ మాట్లాడుతూ తనను రెండవసారి అధ్యక్షులుగా ఎన్నుకున్న శాశ్వత సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి నిర్మాణాత్మక పనులను చేపట్టి సభ్యుల అభిమానాన్ని పొందుతానని ఆయన అన్నారు. సంఘ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను

## సృష్టించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల :** మాజీ మంత్రి జీవన్ రెడ్డి పై ఫేక్ వార్తను సృష్టించి వైరల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని జగిత్యాల పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ప్రెస్ నోట్ ని జగిత్యాల మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గురువారం జగిత్యాల టౌన్ సిఐ కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ నుండి పట్టణ పోలీస్ స్టేషన్ వరకు నాయకులు ర్యాలీ నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎ. జీవన్ రెడ్డి ఆగస్టు 5న విడుదల చేసిన ఒక ప్రెస్ నోట్ సంబంధించిన వార్త ప్రముఖ ఆంగ్ల దినపత్రిక హన్స్ ఇండియా న్యూస్ వెబ్ పేజీలో ప్రచురితం కాగా, కొంతమంది దురుద్దేశ పూర్వకంగా వార్తకు సంబంధం లేని వ్యక్తి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఫోటోను జత చేసి,దురుద్దేశపూర్వకంగా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు సీఐ కి వివరించారు. మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పరువుకు భంగం కలిగేలా ఫేక్ వార్తను సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి, వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## పసుపు పంట సాగు పై రైతులకు శిక్షణ

## తరగతులు

**కోరుట్ల :** కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఉద్యానశాఖ జగిత్యాల జిల్లా సహకారంతో మల్లాపూర్ మండలం లోని కొత్త దామరాజ్ పల్లి గ్రామం రైతు వేదికలో పసుపు పంట సాగు పద్ధతిలో అధునాతన పద్ధతులను సూచన,సలహాలను రైతులకు శిక్షణ తరగతులు నిర్వహించారు.

## కోహెడలో సిపిఐ 4వ రాష్ట్ర మహాసభల

## పోస్టర్ విడుదల



**కోహెడ, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నిర్వహించనున్న 4వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ పిలుపు ఇచ్చారు. కోహెడ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్ర మహాసభలు పార్టీలో కొత్త ఊపును తీసుకురావడంతో పాటు ప్రజాస్వామ్యానికి కొత్త శక్తిని అందించనున్నాయి అని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల సమస్యలు, కార్మికుల హక్కులు, విద్యార్థుల భవిష్యత్తు తదితర అంశాలపై రాష్ట్ర మహాసభల్లో చర్చలు జరగనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు బోనగిరి శంకర్, మండల సీనియర్ నాయకులు ముంజ గోపి, తాళ్లపల్లి ఎల్లయ్య, బండారు లక్ష్మణ్, గొట్ల మిట్ట గ్రామ శాఖ కార్యదర్శి కందుకూరి లింగయ్య, సముద్రాల గ్రామ శాఖ కార్యదర్శి మౌటం సురేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ చిట్యాల శేఖర్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కందుకూరి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జూడో పోటీలలో

## పారమిత విద్యార్థి ప్రతిభ

**కరీంనగర్ :** ఈ నెల 5 నుండి 7 వ తేదీ వరకు తెలంగాణ జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా లో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి జూడో కాడెట్ (జూనియర్స్) ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి టి.రణవీర్ రాజ్ అండర్-90 కేజీ విభాగంలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పథకం సాధించాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన రణవీర్ రాజ్ ను పాఠశాల చైర్మన్ డా॥ ఈ ప్రసాదరావు పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ టి.యస్.వి.రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయకర్త రవీంద్రపాత్రో, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి సుధాకర్ పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘోర ప్రమాదం

## బైకును ఢీకొన్న కారు..

**ఇద్దరికీ తీవ్ర గాయాలు ఒకరి పరిస్థితి విషమం..**

**జమ్మికుంట :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని ఆబాది జమ్మికుంట రోడ్డు స్మశాన వాటిక దగ్గర గురువారం మధ్యాహ్నం అతివేగంగా వచ్చిన కారు బైకును ఢీకొంది ఈ ప్రమాదంలో బైక్ పై వెళుతున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఒక బాలుడి పరిస్థితి విషమంగా ఉంది, వివరాల్లోకి వెళితే జమ్మికుంట లోని ఒక ప్రైవేటు పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న కన్నాపూర్ గ్రామానికి చెందిన ఆదిత్య అనే బాలుడి తండ్రి ఆరోగ్యం బాగాలేక కరీంనగర్ ఆస్పత్రిలో చేర్పించగా తల్లి కూడా తండ్రి వద్ద ఆసుపత్రిలో ఉండి బాలుడిని తమ వద్దకు తీసుకురావడానికి కన్నాపూర్ గ్రామానికి చెందిన ఎండి సల్మాన్ తండ్రి పేరు రఫీ అనే వ్యక్తికి చెప్పి తన బాలుడిని తమ వద్దకు తీసుకురావాలని తెలుపగా వారు ఉపాధ్యాయుల ఔటింగ్ పర్మిషన్ తీసుకొని బాలుడిని తన బైక్ పై

# భయాన్ని జయించి గణిత సైన్స్‌పై మక్కువ పెంచిన విద్యార్థులు

-కంది పాఠశాలలో గీతం విద్యార్థుల అభ్యాస కార్యక్రమాలు

-ఉల్లాస పోటీలు, ప్రదర్శనలతో ఆసక్తికరంగ విద్యార్థుల నుంచి విశేష స్పందన




**పటాన్ చెరు/ప్రజాజ్యోతి** గణితం అంటే పొద్దు గట్టిన లెక్కలు సైన్స్ అంటే పరీక్షలలో కఠిన ప్రశ్నలే అన్న భావనలను చెరిగిపోఎలా సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులపై గీతం విశ్వవిద్యాలయ విద్యార్థులు మానసిక మంత్రాలే వేసినట్టు కనిపించింది. గురువారం ఈ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక అభ్యాస కార్యక్రమం విద్యార్థుల్లో గణితం, సైన్స్ పట్ల ఆసక్తిని రేకెత్తించారు ఈ కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌కు చెందిన గణిత విభాగ అధిపతులు డాక్టర్ పి. నరసింహ స్వామి, డాక్టర్ శివారెడ్డి శేరి మార్గదర్శకులుగా వ్యవహరించారు. విద్యార్థుల బృందంలో జొన్నాడ విశాల్ భరద్వాజ్ నేతృత్వంలో జంగం విశాల్, సుభాంగి పాండా, అనుష్క ప్రజాపతి, పిర్లమర్ల లక్ష్మీ వజ్రా పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థుల్లో గణితం, సైన్స్ పట్ల భయాన్ని తొలగించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా సాగించారు. విద్యార్థులతో ముఖాముఖి జరిపి, వారి లోపలి సందేహాలను గుర్తించి, లెక్కల ప్రయోజనాన్ని రోజువారీ జీవితానికి అనుసంధానిస్తూ సరళమైన పద్ధతుల్లో వివరణలు ఇచ్చారు.

## నియోజకవర్గ సమస్య లపై సబ్ కలెక్టర్ ఉమా హారతి ను కలిసిన.

ప్రముఖ యువ న్యాయవాది అలిగే జీవన్.



**కల్హే ర్. 7. ఆగస్టు టప్రజా జ్యోతి ఊ** సంగారెడ్డి జిల్లాలో దనారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రం లో పలు రకముల సమస్యలపై తాగునీటి రోడ్లు. వృద్యాప పెన్షన్ లు అంటరానితనం . వంటి సమస్యలపై నూతన నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ని కలిసిన న్యాయవాది, ఎమ్మార్పిఎస్ కన్వీనర్ అలిగే జీవన్ మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రం లో రాజీవ్ చౌక్, అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డు పూర్తిగా చెడిపోయి ప్రజలకు తీవ్ర ఇబ్బందులు. పలు గ్రామాలలో మండల రోడ్డు రవాణా సౌకర్యం. రోడ్లు పాడవడం వలన గత సంవత్సరాల నుంచి చెడిపోయిందని ఉన్నాయని. చాలా రకాల ప్రమాదాలు జరుగుతున్నాయి సబ్ కలెక్టర్ ఉమహారతి కి విన్నవించారు. వెంటనే మారమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులను తొలగించాలని, లేని పక్షం లో ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం తడ్కల్ మండల అధ్యక్షులు లాల్ కుమార్, ఉపధ్యక్షులు అంజి, గంగారాం, రాజు, సాయిలు, డేవిడ్, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## పదేళ్లలో లేనిది అభివృద్ధి మేము సాధిస్తాం



**రామాయంపేట ప్రజా జ్యోతి ఆగస్టు 8** ప్రభుత్వం చేసిన పనులు ఎక్కడ కూడా కనిపించడం లేదని కాంగ్రెస్ హయాంలో చేసిన పాత పథకాలే పల్లెల్లో కనిపిస్తున్నాయని మెదక్ ఎమ్మెల్యే మైనం పల్లి రోహిత్ రావ్ అన్నారు రామాయంపేట పట్టణంలో రైతు వేదికలో నూతన రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో మాట్లాడుతూ ఇప్పటికీ పల్లెల్లో గ్రామాల్లోకి వెళ్తే గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కార్యక్రమాలు కనిపిస్తున్నాయని అన్నారు ప్రస్తుత ప్రభుత్వం ప్రజల కోసమే అనేక పథకాలను చేపట్టిందన్నారు అందులోనే ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ చేసిన గత పథకాలే దర్శనమిస్తున్నాయన్నారు ఇప్పటికీ అప్పుడు అప్పటినుండి కట్టిన ఇంద్రమ్మ ఇల్లు ప్రతి పల్లె గ్రామాల్లో ఉన్నాయన్నారు డబుల్ బెడ్ రూమ్ వాళ్ళ లబ్ధిదారులకు లభించిన దానికంటే ఇంద్ర మహిళ ద్వారా ఎంతో ప్రయోజనం ఉందన్నారు రాష్ట్ర మొత్తంలో పేద ప్రజలకు సన్నబియ్యం ఎంతో ప్రతిష్టమైందన్నారు ఎంతో ప్రయాస కోసి బియ్యం సరఫరా జరుగుతుందన్నారు అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల ఎంతో లాభం ఉందని అన్నారు రాష్ట్ర 10 సంవత్సరాల నుండి ఇవ్వని రేషన్ కార్డులను ప్రభుత్వం పంపించడం ద్వారా ఎన్నో కుటుంబాలకు ఆసరా ఇస్తుందన్నారు పది సంవత్సరాల్లో జరగని అభివృద్ధి 20 నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్వారా జరిగిందని ఆయన అన్నారు. మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ మెదక్ జిల్లా వ్యాప్తంగా 9665 రేషన్ కార్డులు మంజూరయ్యాయని అన్నారు. అదేవిధంగా రామాయంపేట మండలంలో 1090 రేషన్ కార్డులు 2123 నమోదు చేర్పులు మార్పులు జరిగినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నాగేష్ ఆర్డిఓ రమాదేవి మండల తాసిల్దార్ రజని కుమారి టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత్రావు కాంగ్రెస్ నాయకులు ఏసు గారి రమేష్ రెడ్డి రామాయంపేట ఆర్ ఐ గౌస్ మొయినద్దీన్ రూరల్ ఆర్ ఐ గోపి వివిధ శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లో సీఎం తో మల్లేష్ గౌడ్



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఆగస్టు 7 :** తెలంగాణ బీసీ సమాజానికి 44 శాతం రిజర్వేషన్ కోసం పోరాడుతున్న సీఎంకు మద్దతు తెలుపుతూ నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఢిల్లీ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసినట్టు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ తెలిపారు. బీసీ సంఘాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ బీసీ సమాజం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు. కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కూడా బీసీలకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన అన్నారు. సందర్భంగా న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవగా స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలవాలని సీఎం సూచించినట్టు మల్లేశం గౌడ్ తెలిపారు.

## రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంది....

యూరియా కోసం ఇబ్బందులు పడొద్దు

ఏడిఏ. రాజశేఖర్



**కొల్చారం (ప్రజాజ్యోతి) ఆగస్టు 7:** మండలంలో రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు కూడా యూరియా కోసం ఇబ్బందులు పడొద్దని ఇంచార్జ్ ఏ డి ఏ రాజశేఖర్, మండల వ్యవసాయ అధికారి శ్వేతా కుమారి తెలిపారు. గురువారం నాడు మండల కేంద్రమైన కొల్చారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో యూరియా ను రైతులకు అందజేశారు. రైతుల ఆధార్ కార్డు మొబైల్ నెంబర్ తో ఈపాస్ యంత్రం ద్వారా రైతుకు ఉన్న భూమి ప్రకారంగా యూరియా బస్తాలను ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కొల్చారం పిఎసిఎస్ లో రైతులకు అందజేసే యూరియాను వారు దగ్గరుండి పర్యవేక్షించారు. మండలంలో శ్రీలక్ష్మి ఫర్టిలైజర్ రంగంపేటలో 340 బస్తాలు శ్రీ సాయి ఫర్టిలైజర్ దుంపలకుంటలో 440 బస్తాలు పిఎసిఎస్ రంగంపేటలో 560 బస్తాలు కొల్చారం పిఎసిఎస్ లో 560 బస్తాలు యూరియా అందుబాటులో ఉన్నట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగూరి మనోహర్, సీఈఓ కృష్ణ, డైరెక్టర్ అశోక్ గౌడ్, ఏ ఈ ఓ స్రవంతి, పిఎసిఎస్ సిబ్బంది నర్సింలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుకకు కటకట


కొత్త ఇంటి నిర్మాణ వస్తువుల పెరుగుదల తో ఎన్నో ఇబ్బందులు,,, పునాదులకు ఇసుక దొరకక దస్తుతో నిర్మాణం,,,, తూప్రాన్ మెదక్ ప్రాంతాల్లో ఇసుకడంపులు ఏర్పాటు చేయాలి,,, ఆవేదనతో ఇందిరమ్మ లబ్ధి దారులు కోరుతున్నారు,,,, రామాయంపేట ప్రజా జ్యోతి ఆగస్టు 7 ఎంతో ప్రతిష్టంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రమంతటా ఇల్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇల్లు సొంత స్థలాలలో కట్టుకునే వారికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతున్నది గతంలో కూడా కాంగ్రెస్ సాయం లో 5 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది అప్పటికి ఇప్పటికీ ఇంటి నిర్మాణ సామాగ్రి విపరీతంగా పెరిగిపోవడం కనీసం ఒక రూము నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని లబ్ధిదారులు అంటున్నారు అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వపరంగా ఇళ్ల నిర్మాణానికి కనీసంగా పకృతి పరంగా లభించే ఇసుకతో పాటు చేసుకుంటామని అంటున్నారు రామాయంపేట మండల పరిధిలో మున్సిపాలిటీ ఏరియాలో లబ్ధిదారులకు చాలా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి అంటున్నారు పట్టణ పరిధి అనేక అభివృద్ధి నిర్మాణాలు సొంతంగా పెద్ద ఎత్తున నిర్మాణాలు జరుగుతున్న తరుణంలో ఇంటి సామాగ్రి కి పోటీ తత్వం ఏర్పడడం అందువల్ల



లబ్ధిదారులకు అనుకున్నంత నిధులు లేకపోవడం ఇబ్బందికరంగా ఏర్పడింది అంటున్నారు కొందరు పునాదులను దస్తుతో నిర్మించు కొంటున్నారని అంటున్నారు ఇలాంటి పరిస్థితుల్లో మండల పరిధిలో లబ్ధిదారులకు కొద్దిగా గొప్ప సౌకర్యం కలగడానికి ఇసుక దంపులను తూప్రాన్ మెదక్ ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అధికారులు తెలపడం దానిపై రవాణాచార్జీలు తో ఇసుక తెచ్చుకుంటామని తమ ఇళ్లకు సౌకర్యంగా ఉంటుందని వాళ్ళు అంటున్నారు వెంటనే ఈ కార్యక్రమం లో తాసిల్దార్ పై అధికారులతో మాట్లాడి లబ్ధిదారులకు ఇసుక పంపిన పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

# నూతన గృహ ప్రవేశ వేడుకల్లో పాల్గొన్న జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి

**అందోలు, ఆగస్టు07, (ప్రజా జ్యోతి):** కార్యకర్త ఆహ్వానం మేరకు నూతన గృహప్రవేశ వేడుకలకు జిల్లా బిజెపి అధ్యక్షురాలు హాజరయ్యారు. సంగారెడ్డి జిల్లా ఆందోల్ మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో బిజెపి సీనియర్ నాయకులు అనిల్ నూతనంగా నిర్మించిన స్వగృహ ప్రవేశ వేడుకల్లో భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహప్రవేశ వేడుకలకు వచ్చిన బంధుగణం, గ్రామస్తులు, కార్యకర్తలు అధ్యక్షురాలితో ఫోటోలు దిగడానికి పోటీపడ్డారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి భోజనం చేసి, స్థానిక అంశాల పట్ల చర్చించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి



కోల్కూరు రాజశేఖర్ రెడ్డి, అందోల్ నియోజకవర్గ కోకన్వీనర్ మహేష్కర్ సుమన్, అందోల్-జోగిపేట మండల అధ్యక్షురాలు మహేష్కర్ పావని, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రత్న పూరి జగన్నాథం, భూమయ్య, శ్రీకాంత్, యాదయ్య, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి పాఠశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**అందోలు, ఆగస్టు07, (ప్రజా జ్యోతి):** జోగిపేట లోని శ్రీనిధి పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం, శనివారం రక్షాబంధన్ పండుగల సందర్భంగా పాఠశాలలకు వరస సెలవులు రావడంతో పట్టణంలోని పాఠశాలల్లో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. రక్షాబంధన్ వేడుకల్లో భాగంగా శ్రీనిధి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుంటూ మిఠాయిలు తినిపించారు. అనంతరం నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనం దేశానికి రక్ష అంటూ విద్యార్థులు పలికిన స్లోగన్లతో పాఠశాలలో పండగ సందడి నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ సూర్య ప్రకాష్ పండగ ప్రత్యేకతను తెలియజేస్తూ ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## చేనేత కార్మికులకు.. అర్హత ఉన్న వారికి పెన్షన్. కల్పించి చేయూత ఇవ్వండి

**పద్మశాలి నాయకులు.. బట్టి అనంతం.**



**కల్హేర్ 7. ఆగస్టు ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఉన్న ఏకైక పద్మశాలి సంఘం. చేనేతకు చేయూతనివ్వాలని నారాయణఖేడ్ పద్మశాలి సంఘం నాయకులు అన్నారు. గురువారం నేషనల్ హ్యాండ్లూమ్ డే సందర్భంగా మార్కండేయునికి,గణపతికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత సహకార సంఘాలకు, చేనేత కార్మికులకు ప్రోత్సాహం అందించేలా వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు. వారంలో ఒకరోజు చేనేత వస్త్రాలు ధరించి చేనేత కార్మికుల హస్తకళ నైపుణ్యాన్ని ఆదరించేలా ప్రతి ఒక్కరు చొరవ చూపాలన్నారు. భారత దేశంలో వ్యవసాయం తర్వాత అధిక జనాభా చేనేత రంగం పైనే ఆధారపడి జీవిస్తున్నారన్నారు. కార్యక్రమంలో భశెట్టి, అనంతం, మెట్టు శ్రీనివాస్, శివకుమార్, గోస్కే శ్రీనివాస్, దుర్గం సతీష్, పందరి, బాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు మృతి

**చాకరిమెట్ల సమీపం వద్ద ఘటన**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్ట్ 07:** ఒక మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామ శివారు ప్రాంతం చాకరిమెట్ల సమీపంలో గురువారం జరిగింది. ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కొడకంచి బాలమణి,అలాగే నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజనేయులు కారులో శివ్వంపేట నుండి నర్సాపూర్ వైపు వెళుతుండగా చాకరి మెట్ల సమీపంలో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు బలంగా ఢీకొనడంతో బాలమణి, ఆంజనేయులు లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఆంజనేయులు నర్సాపూర్ లో బోర్ వెల్స్ సబ్ ఏజెంటుగా పనిచేస్తున్నాడు. అతనికి భార్య మంజుల, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతురాలు బాలమణి కి ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుర్లు, మనమండ్లు మనవరాళ్ళు ఉన్నారు. అంత్యక్రియలల్లో పాల్గొన్న ప్రముఖులు శివ్వంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ పెద్దమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తల్లి కొడకంచి బాలమణి రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్,జిల్లా పరిషత్ మాజీ కోప్షన్ చైర్మన్ మన్సూర్,మాజీ జడ్పీటీసీ కమల పూల్ సింగ్,పైడి శ్రీధర్ గుప్తా,మండల నాయకులు లక్ష్మి కాంతారావు,పత్రాలు శ్రీనివాస్ గౌడ్,వారాల గణేష్,బండారి గంగాధర్ లతో పలు పార్టీ లకు చెందిన నాయకులు హాజరై అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకుముందు మృతురాలి కుటుంబ సభ్యుల్ని వారు పరామర్శించి,ఓదార్చారు.

# మెదక్ మహా రైతు ధర్నా సక్సెస్



గులాబీ శ్రేణుల్లో నూతన జోష్

ఢిల్లీ బీసీ దీక్షను తలపించిన మెదక్ మహా రైతు ధర్నా

మహావృక్షంగా మారిన రైతు ధర్నా వేదిక

ఆశపడితే మోస పోతం గోసపడుతం

స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ గెలిస్తే రైతుబంధు ఎత్తేస్తారు

రుణమాఫీ చేసింది 21 వేల కోట్లే

మోడీ ని సీఎం విమర్శిస్తే నోరువిప్పని బీజేపీ ఎంపీలు

మోడీ రేవంతులు కేసిఆర్ పై ఒంటికాలుతో లేస్తున్నారు

ఆరువందల రోజులైనా ఆరు గ్యారంటీ లు అమలు చేయలే

మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి

కాంగ్రెస్ నాయకుల్లో "నిరాశ" రైళ్ళ పరుగులు

అన్ని ఉన్న అల్లుని నోట్లో శని అన్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆవేదన

గౌరవానికి కేరాఫ్ గా అనుకున్న కాంగ్రెస్ నాయకుల మొఖంలో కనపడని ఆనందం

వేలాదిగా వచ్చిన మోటారు సైకిళ్ళు, ఆటోలు, ట్రాక్టర్ లు, కార్లు, బస్ లు

వరుణుడు కూడా కరుణించని

ప్రజా ప్రభుత్వం రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

చీల్చి చెండాడిన మాజీ మంత్రి వర్యులు తన్నీరు

**మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి):** ప్రభుత్వం ఏర్పాటు అయి ఇరవై నెలలు కావస్తున్న ఇప్పటికీ ఆరు గ్యారంటీ లు అమలు చేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. గురువారం మెదక్ జిల్లా కేంద్రంలోనీ కలెక్టర్ ధర్నా చౌక్ వద్ద రైతు మహా ధర్నా కార్యక్రమాన్ని బిఆర్ ఎస్ జిల్లా అద్యక్షులుమాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రులు హరీష్ రావు, నిరంజన్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఇరవై మాసాలు గడుస్తున్న ఇప్పటి వరకు ఇచ్చిన ఆరు గ్యారంటీ లలో ఏ ఒక్కటి పూర్తి స్థాయిలో నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు.తెలంగాణలో బి ఆర్ ఎస్ హయాంలో నిర్మించిన కలెక్టరెట్ ముందు కాంగ్రెస్ పరిపాలనలో రైతులు కలెక్టరేట్ ముందు ధర్నా చేసే దుస్థితి రావడం దుర్మార్గంకాదా అని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో ఎక్కడ చూసిన రైతు ఆత్మ హత్యలు జరుగుతున్నాయన్నారు.ఆరు వందల రోజుల్లో ఆరువందల ఆత్మహత్యలు జరిగాయనీ అది ప్రభుత్వం గుర్తించలేదన్నారు. మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ వరి ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాక దళారుల మోసాలు తగ్గాయనీ నేడు పాత దళారి వ్యవస్థ మళ్ళీ ముందుకు వస్తుందని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలనీ మోసపూరిత హామీల తో ప్రభుత్వం జిమ్మికులు చేస్తుందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు బందు ఉండదని ఇది ప్రజలు గ్రహించాలని కోరారు. ఇప్పటికే వడ్ల కు బోనస్ అని విస్మరించారనీ రైతు ఎరువుల కోసం చెప్పులు పెట్టి క్యూ లైన్ లు మల్లిమొదలయాయన్నారు. రైతులకు అందించే ఎరువులకోసం కేంద్రంతో ఆరు నెలల ముందే అగ్రిమెంట్ చేసుకోవాలని ఇప్పటి వ్యవసాయ శాఖ మంత్రికి తెలియక పోవడం శోచనీయన్నారు.కృష్ణ, గోదావరి నీళ్లు గంగలో కలుస్తున్నా అవకాశం ఉండి కూడా రైతులకు నీటినీ అందించడంలో ఎందుకు విఫలం అవుతున్నారని ప్రశ్నించారు.కాంగ్రెస్ తో ఉంటే ప్రమాదం అని





ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత బిఆర్ఎస్ నేతలపై ఉందనీ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం భూములను నమ్ముకునే రైతుల గురించి పట్టదు కానీ భూములను అమ్ముకునే వారికి వత్తాసు పలుకుతుందన్నారు. నేడు ముఖ్య మంత్రి రాష్ట్ర పాలనను గాలికి వదిలేశారని రైతులు కల్లాల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.రైతులకు ఇస్తామన్నా బోనస్ ను వెంటనే ఇవ్వాలనీ రైతుల కష్టాలను జిల్లా ఇంచార్జ్ మంత్రి బాధ్యత తీసుకోవాలనీ డిమండ్ చేశారు. గత కెసిఆర్ హయాంలో 11విడుతల రైతుబందు 72వేల కోట్ల రైతు బందు ఇచ్చామని గుర్తు చేశారు. మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి 49 వేల కోట్లు రుణమాఫీ చేస్తామని చేయలదని కేవలం 21వేల కోట్లు మాత్రమే చేశారన్నారు.కాంగ్రెస్ అర్భాటం తప్ప ఆచరణ లో చేసింది ఏమి లేదన్నారు.మోడీని దించుతామని రేవంత్ అనడం పట్ల బీజేపీ ఎంపి లు ఎందుకు స్పందించడం లేదనీ తెలంగాణ లో కాంగ్రెస్ బీజేపీ లు మీలాఖత్ అయ్యాయనీ మోడీ, రేవంత్ లు కెసిఆర్ పై విమర్శలు చేస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ లు పరస్పర సహకారం చేసుకున్నాయనీ ఆరోపించారు.ఈటల రాజేందర్, వెంకట రమణ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి లు తప్ప అందరూ రేవంత్ కు వత్తాసు పలుకుతున్నారనీ బీజేపీ కి రైతుల మీద ప్రేమ లేదనీ ఆ పార్టీ వ్యాపారస్తుల పార్టీనీ కితాబిచ్చారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు సునీత లక్ష్మారెడ్డి, ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు క్రాంతి కిరణ్, శశిధర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ లు బట్టి జగపతి మల్లిఖార్జున్ గౌడ్ ,చంద్రగౌడ్ తదితరులు ఉన్నారు.లిమధ్యలోనే వెళ్లిపోయిన మాజీ మంత్రి హరీష్ రావు మెదక్ లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిర్వహించిన రైతు మహా ధర్నా కు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి హరీష్ రావు మద్యలోనే తిరిగి వెళ్లిపోయారు. వక్తలు ప్రసంగిస్తున్న సమయంలో చివరి వరకు ఉన్న మాజీ మంత్రి మళ్ళీ వస్తా అంటూ చెప్పి వెళ్లిన హరీష్ రావు తిరిగి రాలేదు. నిరంజన్ రెడ్డి ప్రసంగం తర్వాత కలెక్టరేట్ లో రైతు సమస్యలపై వినతి పత్రం అందజేశారు.ల

## మెదక్ జిల్లాను చార్మినార్ లజోన్ లో కలపాలి.

బీజేపీ జిల్లా నాయకులు కే. బ్రహ్మం



**అల్లాదుర్గం ఆగస్టు 07 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం. మెదక్ జిల్లా ను రాజన్న సిరిసిల్ల జోన్ లో కొనసాగడం వల్ల నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలలో, ఉద్యోగులకు బదిలీల విషయంలో తీవ్రంగా నష్టం జరుగుతుందని జిల్లా నాయకులు కంచరి బ్రహ్మం ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయమై తాను మరియు జేఏసీ ఆధ్వర్యంలో ఎన్నిసార్లు ప్రభుత్వానికి విన్నవించిన పట్టించుకోవడంలేదని, గతంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు తన ఎన్నికల హామీలు భాగంగా మెదక్ ప్రచార సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో విలీనం చేస్తామని హామీ ఇచ్చారు. కానీ ప్రస్తుతం ఆయన వైఖరి ఓడ దాటే దాకా ఓడ మల్లన్న, ఓడ దాటినంక బోడ మల్లన్న అనే అనే విధంగా తయారైందని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి గారు జాప్యం చేయకుండా తన ఎన్నికల హామీలను ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో, జిల్లా వ్యాప్తంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

## నకల్ మార్నేకు ఆఖల్ రహనా

మెదక్ కలెక్టర్ కు సిగ్గూ శరం లేదు

మూడు రోజుల్లో నీళ్లు వదలకుంటే దర్వాజలు పగులగొడుతాం

జిల్లాలో ఉన్న పనికి మాలిన మంత్రి

ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) మెదక్ జిల్లా కలెక్టర్ పై** దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. గాంధీ భవన్ నుంచి వచ్చిన స్క్రిప్ట్ నే కాంగ్రెస్ కార్యకర్తలాగా, సిగ్గు శరం లేకుండా అంటూ వ్యాఖ్యానించడం వివాదానికి దారి తీసింది. మెదక్ జిల్లా కలెక్టర్ ఆవరణలో గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టర్ గురించి తప్పక మాట్లాడాల్సిందే అన్నారు. ఆయన కాంగ్రెస్ కార్యకర్తల మాదిరిగా గాంధీ భవన్ నుంచి రాసి పంపే ఇంత పెద్ద స్క్రిప్ట్ చదువుతాడని అన్నారు. కనీసం నఖల్ కొట్టేందుకు అఖల్ వాడాలన్నారు. చదివే దాంట్లో మన వాటిని కూడా చదువుతున్నాడని, ఇలాంటి వాడు కూడా ఉన్నాడని అన్నారు. ఇలా కలెక్టర్ సిగ్గు శరం లేకుండా చేస్తున్నాడని ఆరోపించారు. పోలీస్ ల గురించి కూడా చెప్పాల్సిన పనిలేదని, ఎమ్మెల్యేలకు ఎస్కార్టు ఉండని, కాంగ్రెస్ నేతలకు మాత్రం రెండు మూడు వాహనాలు పెడుతున్నారని ఆరోపించారు. జిల్లాలో దిక్కు మాలిన మంత్రి. జిల్లాలో పనికి మాలిన మంత్రి ఉన్నాడని, కమిషన్ లు, పర్సంటేజీలు ఇంట్లో కూర్చుని వసూల్ చేస్తుందని కొత్త ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. జిల్లాలో మంత్రి ఒకరు ఉంటే పెత్తనం మరో మంత్రిదన్నారు. ఇక్కడ ఉండదు పని చేయడు.. వాడికి జిల్లా గురించి తెలియదని ఘాటుగా విమర్శించాడు. జిల్లాలో ఉన్న సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్ట్ ల గురించి పట్టించుకోవడం లేదని అన్నారు. అంతా కమిషన్ లు పంచుకుంటున్నారని జగ్గారెడ్డి ఏడుస్తున్నాడని అన్నారు. ఆ కన్నీరేదో రైతుల కోసం పెడితే బాగుంటుందని సలహా ఇచ్చారు.

# కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు మృతి

**చాకరిమెట్ల సమీపం వద్ద ఘటన**

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఆగస్ట్ 07:** ఒక మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొని ఇద్దరు అక్కడికక్కడనే మృతి చెందిన ఘటన శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల గ్రామ శివారు ప్రాంతం చాకరిమెట్ల సమీపంలో గురువారం జరిగింది.ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రమైన శివ్వంపేట గ్రామానికి చెందిన కొడకంచి బాలమణి,అలాగే నర్సాపూర్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన డ్రైవర్ ఆంజనేయులు కారులో శివ్వంపేట నుండి నర్సాపూర్ వైపు వెళుతుండగా చాకరి మెట్ల సమీపంలో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి చెట్టుకు బలంగా ఢీకొనడంతో బాలమణి, ఆంజనేయులు లు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాలను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు ఆంజనేయులు నర్సాపూర్ లో బోర్ వెల్స్ సబ్ ఏజెంటుగా పనిచేస్తున్నాడు. అతనికి భార్య మంజుల, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. మృతురాలు బాలమణి కీ ముగ్గురు కుమారులు, ఇద్దరు కూతుర్లు, మనమండ్లు మనవరాళ్ళు ఉన్నారు. అంత్యక్రియలలల్లో పాల్గొన్న ప్రముఖులు శివ్వంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ పెద్దమ్మ, మండల కాంగ్రెస్ నాయకులు కొడకంచి



శ్రీనివాస్ గౌడ్ తల్లి కొడకంచి బాలమణి రోడ్డు ప్రమాదం లో మృతి చెందిన విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మైనంపల్లి హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినీ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్,మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ,మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తామైపాల్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రగౌడ్, జిల్లా పరిషత్ మాజీ కోప్షన్ చైర్మన్ మన్సూర్, మాజీ జడ్పీటీసీ కమల పూల్ సింగ్, పైడి శ్రీధర్ గుప్తా, మండల నాయకులు లక్ష్మి కాంతారావు, పత్రాలు శ్రీనివాస్ గౌడ్, వారాల గణేష్, బండారి గంగాధర్ లతో పలు పార్టీ లకు చెందిన నాయకులు హాజరై అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అంతకుముందు మృతురాలి కుటుంబ సభ్యుల్ని వారు పరామర్శించి, ఓదార్చారు.

# మండల కేంద్రంలోజిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆకస్మిక పర్యటించారు





**చిన్నకోడూరు ప్రజా జ్యోతి ఆగస్ట్ 7** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వర్షాల ప్రభావంతో అధికంగా వ్యాధులు ప్రభావం చూపే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది 24 గంటల అప్రమత్తంగా ఉండి వైద్య సేవలు అందించాలని అన్నారు. మందుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు ముందస్తుగా మందులను తెప్పించుకోవాలని అన్నారు. ఎలాంటి ఆరోగ్య సమస్య తలెత్తిన ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించేలా అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం చిన్నకోడూరు మండల కేంద్రం మరియు రామంచ గ్రామాలలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాల ప్రగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవడానికి ఇసుక, మొరం మరియు ఇతర మెటీరియల్, బిల్లులకు కు సమస్య లేకుండా ప్రభుత్వం చూసుకుంటుందని ఇందిరమ్మ ఇండ్లను త్వరగా మరియు నాణ్యత నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.

# రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం



జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

**కొమురవెల్లి,ఆగస్టు 7 ,(ప్రజాజ్యోతి)** రైతుల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు.గురువారం తపాస్ పల్లి రిజర్వాయర్ లోని నీటిని పార్టీ కార్యకర్తలతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా కొమ్మూరి మాట్లాడుతూ ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాడని తెలిపారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సుస్థిర పాలన సాగిస్తున్నారని తెలిపారు. తపాస్ పల్లి అత్యంత ఎత్తు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే రిజర్వాయర్ నిర్మించిన సంగతిని గుర్తు చేశాడు. ప్రస్తుతం సరైన వర్షాలు లేకపోయినా ఈ ప్రాంత రైతులకు రిజర్వాయర్ నీటి విడుదల చేపట్టి రైతుల పంటలు ఎండిపోకుండా భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా వృద్ధి చెందడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అందుకే అభయ హస్తం, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, చేయూత, వివవికాసం, పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో, కెసిఆర్ కుటుంబం తెలంగాణ సంపదను దోచుకొని, రాష్ట్రాన్ని పూర్తిగా విధ్వంసం చేశారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజలు విసుగు చెంది కెసిఆర్ కుటుంబాన్ని ఇంటికి పంపారని, ఒక్క పార్లమెంట్ సీటు గెలవకుండా బుద్ధి చెప్పారని గుర్తు చేశారు. నేను ఈ ప్రాంత రైతుల కోసం సాధించిన రిజర్వాయర్ నీటిని కెసిఆర్, హరీష్ రావులు ఓర్వక ఇక్కడి రైతులకు అన్యాయం చేసి నీటిని వాళ్ల నియోజకవర్గాలకు తరలించిన వాళ్లను ఎదిరించి పోరాడిన సంగతి గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా ప్రజల కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ రాష్ట్రంలో పదేళ్లపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోనే కాంగ్రెస్ పాలన కొనసాగాలని ఆకాంక్షించారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నానని, ఏ కష్టం వచ్చినా ఈ ప్రాంత ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి, చేర్యాల, మద్దూరు, దూల్మిట్ట, నర్మెట, బచ్చన్నపేట, మండలాల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

# వృక్షా బంధన్ రక్షా బంధన్



**జగదేవపూర్: ఆగష్టు 07(ప్రజాజ్యోతి)** ఇటిక్యాల పాఠశాలలో రక్షా బంధన్ సందర్భంగా వృక్షానికి రాకీలు కట్టి అవి జీవితానికి రక్షగా వుండాలని ఉపాధ్యాయులు విద్యార్థులు చెట్లను కోరుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేతి శంకర్ మాట్లాడుతూ రాకీ పౌర్ణమి సందర్భంగా అక్కా చెల్లెల్లు రాకీలు కట్టి సోదరులను తమకు రక్షగా వుండాలని కోరుకుంటారు.ఈ సందర్భాన్ని ఉపయోగించుకొని చెట్ల వల్ల కలిగే లాభాలను విద్యార్థులకు బోధిస్తూ చెట్లను మనం పెంచితే అవి మనకు జీవితాన్ని ఇస్తాయని అందుకే చెట్లకు రాకీలు కట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్, శ్రీనివాస్ రెడ్డి, మంజుల, భవాని, కంరోద్దీన్, అనురాధ, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# సీసీ కెమెరాల నిఘా నీడలో రామారం గ్రామం





సీసీ కెమెరాలు ప్రారంభించిన గజ్వేల్ ఏసిపి నర్సింలు

**రాయపోల్.అగస్టు07 ప్రజా జ్యోతి.** కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా రామారం గ్రామంలో గ్రామస్తులు గ్రామ పెద్దలు దుర్గాప్రసాద్, హనుమంతు, గోపాల్, మహేష్ గౌడ్, యొక్క సహాయ సహకారాలతో గ్రామంలో (10) సీసీ కెమెరాలు ప్రధాన కూడళ్లలో ఎంట్రీ మరియు ఎగ్జిట్ ప్రదేశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. గురువారం గజ్వేల్ ఏసిపి నరసింహులు, తొగుట సిఐ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ మానస సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి సహకరించిన దాతలతో కలిసి ప్రారంభించారు. ఏసిపి నరసింహులు సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న గ్రామాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని సీసీ కెమెరాలు మరింత భద్రత సెన్సాఫ్ సెక్యూరిటీ కల్పిస్తాయని తెలిపారు. రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని అన్నారు. సీసీ కెమెరాలు ఉండి పని చెయ్యని గ్రామాలలో, సిసి కెమెరాలు లేని గ్రామాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు, సీసీ కెమెరాల ఏర్పాటుకు మరియు రిపేర్ చేయడానికి డివిజన్ పోలీసులకు సహకరించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రతి ఒక్కరూ నిఘా ఉంచాలని ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ముఖ్యంగా యువకులు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని తెలిపారు. మరియు జరుగుతున్న సైబర్ నేరాల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని ఎలాంటి లింకులు వచ్చినా ఓపెన్ చేయవద్దని సూచించారు. మానవ తప్పిదము వల్లనే సైబర్ నేరాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పక్కదారి పట్టిస్తే చర్యలు

- మండలంలో మండల టాస్క్ ఫోర్స్ సంయుక్త తనిఖీలు
- ఏఓ వసంతరావు

**జగదేవ్ పూర్ : ఆగష్టు 07(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాల మేరకు గురువారం జగదేవపూర్ మండలం పరిధిలో గల వివిధ పరిశ్రమలను మరియు పెట్రోల్ పంపులను మండల టాస్క్ ఫోర్స్ సంయుక్త తనిఖీలు చేపట్టడం జరిగింది. ముఖ్యంగా వ్యవసాయానికి వాడాల్సినటువంటి యూరియాను ఇతర పరిశ్రమ అవసరాలకు వాడుతున్నారన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్, పోలీసు, రెవిన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులకు సంయుక్త తనిఖీలు నిర్వహించిందిగా ఆదేశించిన నేపథ్యంలో జగదేపూర్ మండల పరిధిలోగల ఎరువుల షాపులు, పాల శీతలీకరన కేంద్రాలు, పెట్రోల్ బంకులు, పాతర గడ్డి యూనిట్ లో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీ లలో ఎలాంటి జరిగింది. మండల వ్యవసాయ అధికారి వసంతరావు మాట్లాడుతూ వ్యవసాయ అవసరాల నిమిత్తం మాత్రమే యూరియాను వాడుకోవాలని ఎవరైనా బ్లాక్ మార్కెటింగ్ గాని పరిశ్రమల అవసరాలకు వాడినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం



జరుగుతుందని తెలిపారు. అలాగే మండలంలో నేటి వరకు 150 టన్నుల యూరియా రైతులకు అందుబాటులో ఉందని, ఇప్పటికీ 610 టన్నులు పంపిణీ చేశామని తెలిపారు. కావు యూరియా గురించి ఆందోళన పడవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో జగదేవపూర్ మండల తహసిల్దార్ నిర్మల, మండల వ్యవసాయ అధికారి వసంతరావు, జగదేవపూర్ ఎస్ఐ రామకృష్ణారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి ఖలీల్ పాల్గొన్నారు.

# తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు

**కోహెడ, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు.తల్లిపాల వారత్సవాలలో భాగంగా కోహెడ మండలంలోని వారికోలు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యత కేవలం ఆరు నెలలు వరకు తల్లిపాలు పట్టించాలని, రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు కొనసాగించాలని, వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత గురించి పోషకాహార ప్రాముఖ్యత గురించి గర్భిణులు,బాలింతలకు వివరించారు.ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన, ముందస్తు రాఖీ సెలెబ్రేషన్స్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంఎల్ హెచ్పి




హరీష్, ఏఎన్ఎం జ్యోతి,అంగన్వాడి టీచర్స్ హేమలత, నిర్మల, ఆశలు విజయ, పద్మ ,కారోబార్ రాజు ,గర్భిణీ లు, బాలింత తల్లులు ఉన్నారు.

## చేతిరాతే విద్యార్థి భవితకు చేయూత



**రాయపోల్ ఆగస్టు 07 ప్రజా జ్యోతి.** చేతిరాతే విద్యార్థి భవితకు చేయూతనిస్తుందని ప్రముఖ చేతిరాత నిపుణుడు ఎజాస్ అహ్మద్ అన్నారు. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలం రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గురువారం చేతిరాత గుండ్రంగా ఎలా రాయాలి అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల విద్యార్థి దశలో అందంగా రాయడం వలన నేర్పించడం ఎంత అవసరం ఉందన్నారు. చేతిరాత మనిషి మనసును అదుపులో ఉంచుతుంది నిర్మాణాత్మకంగా ఆలోచింపజేస్తుందని. స్వయం క్రమశిక్షణను పెంపొందింప చేస్తుందని పేర్కొన్నారు .మనిషి అంతసందర్భానికి మనోజ్ఞమైన భాష్యం అది పాఠకుల హృదయాలు రంజింప చేస్తే సువర్ణ రసఝురీ అని ఒక కవి అన్నట్లు ఉపాధ్యాయులు అక్షర రమ్యతను చేజెక్కించుకొని విద్యార్థుల గుండె గరిసలో ఆణిముత్యాల సంపదను నింపి నిత్య విద్యకృషివలుడు కావాలని ఆయన ఆకాంక్షించారు. శ్రద్ధ ఆసక్తి పట్టుదల ఉండే ఆచార్యులు దేనినైనా సాధించవచ్చు తెలుగు హిందీ ఆంగ్లం మూడు భాషల అను మూడు భాషలపైన అందమైన చేతిరాతను విద్యార్థులకు ఎజస్ అహ్మద్ స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజగోపాల్ రెడ్డి మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ దండియాల విమల గారు మరియు ఉపాధ్యాయులు రాజమండ్రి శ్రీరాములు వేణుగోపాల్ రెడ్డి యాదగిరి జ్యోతిలక్ష్మి సంపత్ చందు రవి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష



**నంగునూరు( ప్రజా జ్యోతి )** సిద్దన్నపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలలో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసీడీఎస్ సూపర్వైజర్ స్వరూప ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలను వారం రోజులపాటు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్య క్రమం ముఖ్యఉద్దేశం బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు తప్ప ఏ ఇతర ద్రవపదార్థాలు తాగించకూడదని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోనే తల్లియొక్క పసుపు రంగు చిక్కటి పాలు,ముర్రుపాలు అమఅతం లాంటివని పేర్కొన్నారు. వీటి ద్వారా బిడ్డకు అతిముక్యమైన పోషకాలు లభిస్తాయని తెలిపారు. తల్లిపాలు బిడ్డ శరీరానికి, మెదడు కూడా పోషణను ఇస్తుందన్నారు. తల్లి పాలలో వున్న పోషక గుణాలు మరి ఏ ఇతర పాలల్లో వుండవని స్పష్టం చేశారు. మరి ముఖ్యంగా తల్లిపాలు శిశువును న్యుమోనియా, అతిసార వ్యాధి వంటి ప్రమాదకరమైన వ్యాధుల నుండి కాపాడుతుందని ఆమె చెప్పారు. ఆరు నెలు నిండిన పిల్లలకు అన్న ప్రసాన్నం చెయడం జరిగింది ఈ కార్యక్రమంలో భవాని లావణ్య ఆశావర్కర్ చంద్రకళ మమత తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

# సిపిఎస్ రద్దుకు సెప్టెంబర్ 1న మహా ధర్నా

**పి ఆర్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ**



**జగదేవపూర్: ఆగష్టు 07(ప్రజాజ్యోతి)** జగదేవపూర్ మండలంలో పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు చిలుకూరి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. పి ఆర్ టి యు సిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఆదరాసు పల్లి శశిధర్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేయకుంటే సెప్టెంబర్ 1న పదివేల మంది ఉపాధ్యాయులతో పిఆర్టీయూ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద మహా ధర్నా చేస్తామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి రాష్ట్ర శాఖ పిలుపు ఇచ్చారని ముఖ్యంగా సిపిఎస్ ఉపాధ్యాయులంతా కదిలి ధర్నాలో పాల్గొనాలని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర్ శర్మ అన్నారు. ఆగస్టు 15 లోపు పెండింగ్ బిల్లులన్నీ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. త్వరలోనే ఉపాధ్యాయుల కు హెల్త్ కార్డులు మంజూరు కాబోతున్నాయని, 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానం వర్తింప చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు హెచ్ఎం పోస్ట్ లు మంజూరు చేయాలని అన్నారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు చిలుకూరు వెంకట్రాంరెడ్డి, సీనియర్ నాయకులు పిన్నింటి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వంగ శ్రీనివాసరెడ్డి, రఘురాములు, మండల కార్యవర్గ సభ్యులు నగేష్, భగవాన్ రెడ్డి, రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపూర్ నేతన్నలను సన్మానించిన రామకోటి సంస్థ

? సేవలను కొనియాడిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

? చేతులతో ఎన్నో అద్భుతాలను సృష్టించే అతనే నేతన్న

? చేనేత వస్త్రాలు భారతీయ సాంప్రదాయ కళకు ప్రతిబింబాలు

? చేనేత వస్త్రాలను ధరించి నేతన్న జీవితాల్లో వెలుగు నింపుదాం

? మన అస్థిత్వానికి అసలైన గుర్తింపునిచ్చేదే చేనేత



**జగదేవపూర్ : ఆగష్టు 07(ప్రజాజ్యోతి)జాతీయ** చేనేత దినోత్సవం సందర్భంగా గురువారం నాడు సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో నేత నేస్తున్న 10 మంది చేనేత నేతన్నలను మార్కండేయ స్వామి దేవాలయంలో శాలువా కప్పి జ్ఞాపిక అందజేసిన ఘనంగా సన్మానించించారు శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చేతులతో ఎన్నో అద్భుతాలను తనదైన శైలిలో సృష్టించే వారే చేనేత నేతన్నలె అన్నారు. నిండైనా భారతీయతకు నిజమైన అందాన్నిచ్చే చేనేత వస్త్రాలను ప్రతి ఒక్కరూ ధరించి నేతన్నలకు అండగా ఉండాలన్నారు. చేనేత రంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరం పునరంకితమవుదాం అన్నారు. మన అస్థిత్వానికి అసలైన గుర్తింపునిచ్చే చేనేత వస్త్రాలను అందరూ ధరించాలన్నారు. చేనేత రంగ పరిరక్షణ కోసం నేతన్నకు ప్రభుత్వం కృషి చేసి అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. రామకోటి సన్మానం పొందిన నేతన్నలు: వీరబత్తిని ఉప్పలయ్య, గుజ్జ సిద్ధిరాములు, హనుమాండ్ల మల్లయ్య, సిరిసిల్ల యాదగిరి, గుజ్జ కనకయ్య, కొంక బాలరాజ్, వీరబత్తిని కుమార్, కోట కిష్టయ్య, దేవసాని పోచయ్య, తలకొక్కుల సత్యనారాయణ, దేవసాని నరేందర్ పాల్గొన్నారు.

# విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి

**హుస్నాబాద్ ఏసిపి సదానందం**



**హుస్నాబాద్, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి ) :** విద్యార్థులు ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలని హుస్నాబాద్ ఏసిపి సాదారపు సదానందం అన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు , సీసీ కెమెరాలు, ఈవిటీజింగ్ సైబర్ నేరాల గురించి, నూతన చట్టాల గురించి, ఫోక్సో కేసులలో 18 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న భరోసా సెంటర్ గురించి, షీ టీం యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, స్నేహిత మహిళ సెంటర్ నిర్వహించే కౌన్సిలింగ్ తదితర అంశాల గురించి హుస్నాబాద్ షీటీమ్ బృందం తో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదన్నారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవసరం మేరకే సోషల్ మీడియాను వాడుకోవాలని తెలిపారు. అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విశ్వనాథం, ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం మహిళా కానిస్టేబుళు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లాట్ ను కలసిన

**హరికృష్ణ ఆంజనేయులు గౌడ్**



**సిద్ధిపేట (ప్రజా జ్యోతి )** సిద్ధిపేట కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ ను ఢిల్లీలోని ఆయన నివాసంలో మెదక్ డీసీసీ ప్రెసిడెంట్ ఆంజనేయులు గౌడ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో తీసుకువచ్చిన పథకాలను ఆయనకు వివరించడం తోపాటు, బీసీ బిల్లు పైన చర్చించారు బీసీ బిల్లుపై కేంద్రం అ వలంబిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించినట్లు హరికృష్ణ ఆంజనేయులు గౌడ్ తెలిపారు

## లక్ష్యం.. నిర్లక్ష్యం



**జగదేవపూర్: ఆగష్టు 07(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమం నీరుగారుతుంది. ప్రతి గ్రామంలో పలు రకాల మొక్కలు నాటాలన్న లక్ష్యం నిర్లక్ష్యానికి నిదర్శానికి పడుతుంది. జగదేవపూర్ మండలంలో వివిధ గ్రామాల్లో వన మహోత్సవం కార్యక్రమం అధికారులు ప్రారంభించారు. అటవీ ప్రాంతాల్లో, ఇళ్ల మధ్యన, ఖాళీ స్థలాలలో మొక్కలు నాటారు. రాంనగర్ గ్రామంలో మహిళ భవనం ముందు కొన్ని మొక్కలు నాటి మిగిలిన మొక్కలు అక్కడే వదిలేశారు. వదిలేసిన మొక్కలు ప్రస్తుతం ఎండి పోయాయి. ఎండిన మొక్కలు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తోంది.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న లారీ సిజ్.




**చిన్నకోడూరు ప్రజాజ్యోతి ఆగస్టు 7** రాజీవ్ రహదారిపై వాహనాలను గురువారం తనిఖీ చేస్తుండగా అక్రమ రవాణా చేస్తున్న లారీ పట్టుకున్నట్లు చిన్నకోడూరు ఎస్సై సైఫ్ అలీ తెలిపారు. మండల పరిధిలోని రామునిపట్ల గ్రామ శివారులో లారీ నెంబర్ టిఎస్ యుబి 02-6489గల డ్రైవర్ గుల్ల సాయి తేజ లారీలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి వేబిల్ లేకుండా అక్రమంగా ఇసుక మంథని నుండి హైదరాబాద్ తరలిస్తుండటంతో దానిని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించినట్లు పోలీసులు తెలిపారు.

# దుబ్బాక శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు





నాలుగో రోజు ప్రత్యేక ఆకర్షణగా రథోత్సవం

కార్యక్రమంలో పాల్గొన్న కత్తి కార్తిక గౌడ్

**దుబ్బాక రాయపోల్ ఆగస్టు 7 ప్రజా జ్యోతి** దుబ్బాకలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు రథోత్సవం భక్తిశ్రద్ధలతో, సాంస్కృతిక కళలతో వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భక్తుల భజనలు, సన్నాయి వాయిద్యాలు, కోలాటాలు, చిన్నారుల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ భక్తులతో కలిసి రథోత్సవంలో పాల్గొన్నారు. కత్తి కార్తిక గౌడ్ పిల్లల నృత్య ప్రదర్శనలను ఎంతో ఆసక్తిగా వీక్షించి, వారి ప్రతిభను ప్రశంసిస్తూ వారికి బహుమతులు అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్యాలు సందర్శకులను ఆకట్టుకోవడమే కాక, ఉత్సవానికి ఒక ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి. ఇటువంటి కార్యక్రమాలు మన సంప్రదాయాలను నూతన తరం పిల్లలకు పరిచయం చేయడంలో కీలకపాత్ర వహిస్తున్నాయని కత్తి కార్తిక గౌడ్ అన్నారు.

# నియంత పోకడతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం



లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం

ప్రాజెక్టుల నిర్మాణంలో హుస్నాబాద్ ప్రాంతంలో వివక్ష

హుస్నాబాద్ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతర కృషి

కాలువల నిర్మాణంకు వేగవంతంగా భూ సేకరణ పనులు

త్వరలోనే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేస్తాం, రైతులకు సాగునీరు అందిస్తాం

సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య

**హుస్నాబాద్, ఆగస్ట్ 07 (ప్రజా జ్యోతి):** మాజీ సీఎం కేసీఆర్ నియంత పోకడతో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని తద్వారా రాష్ట్ర రైతులకు సాగునీరు అందించకపోవడంతో ఎలాంటి ఉపయోగం లేదని సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేస్తూ జేబులు నింపుకోవడానికి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ లో రెండు పిల్లర్లు కృంగిపోయి, నెర్రెలు బాసి కూలిపోతుందా అని భయపడుతుంటే కాంగ్రెస్ పాలకులు ప్రాజెక్టు లో నీరు నింపడం లేదని విమర్శించడం సిగ్గుచేటని అన్నారు. నాడు ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కొండపోచమ్మ, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్ ప్రాజెక్టులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి గౌరవెల్లి ప్రాజెక్టును ఎందుకు పూర్తిచేయలేదని కేవలం వివక్షతోనే గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేయలేదని ఆరోపించారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు నీరందించేకు 430 కోట్ల నిధులను మంజూరు చేయించి కాలువల నిర్మాణం కోసం 200 ఎకరాల భూమిని సేకరించామన్నారు. తుమ్మిడి హెట్టి, వేమనపల్లి వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ మొత్తుకున్న కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తదనే అక్కసుతో మాజీ సీఎం కేసీఆర్ అన్ని తానై మేడిగడ్డ వద్ద ప్రాజెక్టు నిర్మాణం చేశారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 600 పేజీల నివేదిక తయారైందని,త్వరలో నిజా నిజాలు బహిర్గతమవుతాయని అన్నారు. స్వలాభం కోసం రాష్ట్రాన్ని దివాలా తీయించారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై అసెంబ్లీ వేదికగా మాట్లాడదాం రమ్మంటే అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ లో నిద్రపోతున్నాడని ఎద్దేవ చేశారు. బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతుందని గ్రహించిన నాయకులు ఉనికి చాటుకోవడానికి కోసం కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని అన్నారు.ఏహుస్నాబాద్ అభివృద్ధిలో భాగస్వామి అయిన పొన్నం ప్రభాకర్ ను విమర్శించడం సరికాదని మంత్రి చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బంక చందు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బంక చందు , డిసిసి కార్యదర్శి చిత్తారి రవిందర్, మాజీ కౌన్సిలర్లు చిత్తారి పద్మ, వల్లపు రాజు, భూక్య సరోజన, కోమటి సత్యనారాయణ, వెన్న రాజు, బూరుగు కృష్ణస్వామి, గట్టు రాములు, ఎండి హసన్, బోనగిరి రజిత, కమలమ్మ , బిక్యా నాయక్, మైదం శెట్టి వీరన్న, పిల్లి తిరుపతి, పూదరి శ్రీనివాస్ గౌడ్, సాగర్, నగేష్, సంఘ కుమార్, మహమ్మదాపూర్ తిరుపతి గౌడ్, బాబు, బత్తుల రవి, గడిపే బాలు , అనిల్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రక్షణకు ప్రతీక రాఖీ పండుగ

అంతక పేట పాఠశాల ముందస్తుగా రాఖీ పండుగ

ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్ వెల్లడి



**హుస్నాబాద్, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి):** అంతకపేట ప్రాథమిక పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బానోతు మోహన్ నాయక్ మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది అన్నదమ్ములు అక్క చెల్లెల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేసే పండుగ అన్నారు. సోదరి తన సోదరుడి చేతికి రాఖి కట్టి అతని క్షేమాన్ని కోరుకుంటుందని బదులుగా సోదరుడు తన సోదరికి రక్షణ కల్పిస్తానని వాగ్దానం చేస్తాడన్నారు. ప్రేమ, రక్షణ మరి సోదరుభావానికి ప్రతీక అన్నారు. తెలుగు పంచాంగం ప్రకారం ప్రతి ఏట శ్రావణ పౌర్ణమి రోజు రక్షాబంధన్ వేడుకలను జరుపుకుంటారని రాఖీ కట్టడం అనేది ఒకరికొకరు రక్షణ కల్పిస్తామని చేసే వాగ్దానానికి గుర్తు తన సోదరి సోదరుడిని చెడు నుండి రక్షించమని కోరుకుంటుందని సోదరుడు తన సోదరిని అన్ని హానీలనుండి కాపాడతానని మాట ఇస్తాడు చెల్లి తన అన్నయ్య మహోన్నత శిఖరాలకు ఎదురుగాలని కోరుకుంటుందన్నారు. అమ్మలో మొదటి అక్షరం నాన్నల చివరి అక్షరం అన్నగా మారి అమ్మా నాన్నల చూసుకుంటావు నీ ప్రేమను మర్చిపోలేను అన్న తన సోదరి చెప్పుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రమాదేవి, సుమలత, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## గాండ్ల వారి కుంట పూడ్చివేతపై మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఆగ్రహం

- పూడ్చిన కుంటను తిరిగి పునరుద్ధరించాలి
- తొలగించిన కట్టను పునర్నిర్మించాలి
- హరితహారం కింద నాటిన ఈత చెట్లను మళ్లీ నాటాలి
- బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు



**కోహెడ, ఆగస్టు 07 (ప్రజా జ్యోతి)** కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో గాండ్ల వారి కుంటను కొందరు ప్రైవేట్ వ్యక్తులు కట్టని తొలగించి, కుంటను పూడ్చిన ఘటన తీవ్ర వివాదానికి దారి తీసింది. గ్రామస్తుల ఆవేదనపై స్పందించిన.. మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గురువారం సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సతీష్ కుమార్ మాట్లాడుతూ, “మా బిఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పునరుద్ధరించి రైతులకు నీరందించే ప్రయత్నం చేసింది. కానీ ప్రస్తుత ప్రభుత్వం, నేతలు చెరువులను పూడ్చి రియల్ ఎస్టేట్ వ్యాపారానికి వాడుకుంటున్నారు,” అని తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి..,పూడ్చిన కుంటను తిరిగి పునరుద్ధరించాలి. తొలగించిన కట్టను పునర్నిర్మించాలి. హరితహారం కింద నాటిన ఈత చెట్లను మళ్లీ నాటాలి. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ముదిరాజ్ సోదరులు, అఖిలపక్ష నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు చెరువులను రక్షించుకోవడానికి ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశారు.